# సహకార సూత్రములపై వివరణ

**నిర్వచనము:**

కొందరు వ్యక్తులు తమ ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక అవసరాలను పూర్తి చేసుకొనుటకు స్వచ్ఛందముగా ఏర్పాటు చేసుకున్న స్వతంత్ర ప్రతిపత్తి గల సంస్థ సహకార సంఘం. అభివృద్ధి కొరకై వ్యక్తుల సంయుక్త యాజమాన్యంలో, ప్రజాస్వామ్య పద్ధతిలో సంఘం నిర్వహించబడుతుంది.

**విలువలు:**

స్వయం సహాయం, స్వభాధ్యత, ప్రజాస్వామ్యం/ధర్మం, సంఘీభావం/ఏకత్వంలనే విలువలు సహకార రంగానికి ఆధారం/పునాదులు. సంస్థ వ్యవస్థాపకులు వ్యవహరించే పద్ధతిలోనే క్రింద పేర్కొన్న నైతిక విలువలను సంఘ సభ్యులు నమ్ముతారు. అవి నిజాయితీ, బాహాటత (ఓపెన్‌నెస్/అందరికీ తెలిసి ఉండే రీతిలో వ్యవహరించుట), సామాజిక బాధ్యత, ఇతరులకై తాపత్రయపడుట.

**సూత్రములు:**

సహకార సంఘాలు తాము నమ్ముతున్న విలువలను ఆచరణలో పెట్టడానికి మార్గదర్శకాలు సహకార సూత్రములు.

**1వ సూత్రము: స్వచ్ఛంద మరియు సార్వజనీన సభ్యత్వం:**

సహకార సంఘాలు స్వచ్ఛంద సంస్థలు. సంఘ సేవలను వినియోగించుకొనగలిగి, సభ్యత్వ బాధ్యతలను స్వీకరించిన అందరికీ వీటిలో సభ్యత్వానికి వీలవుతుంది. ఇందులో సభ్యత్వం లింగ, సామాజిక, జాతి, రాజకీయ లేదా మతపరమైన తేడాలకు అతీతం.

**2వ సూత్రము: ప్రజాస్వామికమైన సభ్యత్వ నియంత్రణ:**

సహకార సంఘాలు ప్రజాస్వామ్య సంస్థలు. విధానాలు రూపొందించుకొనడం, నిర్ణయాలు చేయడంలో చురుకుగా పాల్గొనే తమ సభ్యులచేత ఇవి నియంత్రించబడుతాయి. ఎన్నికైన స్త్రీ, పురుష ప్రతినిధులు సభ్యులకు జవాబుదారీగా ఉంటారు. ప్రాథమిక సహకార సంఘాలలో సభ్యులందరు సమాన ఓటు హక్కు కలిగి (ఒక సభ్యురాలికి/సభ్యునికి ఒక ఓటు) ఉంటాయి. మరియు ఇతర స్థాయిలలోని సహకార సంఘాలు కూడా ప్రజాస్వామ్య పద్ధతిలో ఏర్పాటు చేయబడుతాయి.

**3వ సూత్రము: సభ్యులచే ఆర్థిక నిర్వర్తన:**

సభ్యులు తమ సంఘ మూలధనానికి తమ వంతు చెల్లించుట మరియు ప్రజాస్వామ్య పద్ధతిలో నియంత్రించుట చేస్తారు. సాధారణంగా, అందులో కనీసం కొంత భాగమైనా సంఘ ఉమ్మడి ఆస్తి/సొత్తు అయి ఉంటుంది. సభ్యత్వం పొందటానికి షరతుగా పెట్టిన వాటాధనంపై, ఉంటే/ఇస్తే, సభ్యులకు పరిమితంగా పరిహారం ఇవ్వబడుతుంది. సభ్యులు క్రింద పేర్కొన్న ఏ ప్రయోజనాలకైనా మిగులును కేటాయిస్తారు.

- సంఘ అభివృద్ధి కొరకు ఇది నిధుల ఏర్పాటు ద్వారా కావచ్చు.
- ఇందులో కనీసం కొంత భాగం అవిభాజక మొత్తమై (పంచటానికి వీలులేనిదై) ఉంటుంది.
- సభ్యులు సంఘంతో చేసిన లావాదేవీల నిష్పత్తిలో వారికి పంపిణీ మరియు సభ్యులు ఆమోదించిన ఇతర కార్యక్రమాల నిర్వహణకు.

**4వ సూత్రము: స్వతంత్ర ప్రతిపత్తి మరియు స్వేచ్ఛ:**

సభ్యులచే నియంత్రించబడే స్వతంత్ర ప్రతిపత్తిగల స్వయం సహాయక సంస్థలు సహకార సంఘాలు. ప్రభుత్వంతో సహా ఇతర సంస్థలతో ఏమైనా ఒప్పందాలు కుదుర్చుకుంటే లేదా బయటి వనరుల నుండి మూలధనం సమకూర్చుకుంటే సంఘ స్వతంత్ర ప్రతిపత్తికి, సభ్యులచే ప్రజాస్వామిక నియంత్రణకు భంగం కలుగని షరతులపై ఇట్టి ఒప్పందాలు చేయబడుతాయి.

**5వ సూత్రము: విద్య, శిక్షణ మరియు సమాచారం:**

తమ సంఘ అభివృద్ధికి స్ఫూర్తివంతంగా పాటుపడుటకై సభ్యులకు, ఎన్నుకొనబడిన ప్రతినిధులకు, నిర్వాహకులకు, ఉద్యోగులకు సహకార విద్య, శిక్షణ ఏర్పాటు చేస్తాయి/ఇస్తాయి. సంఘ స్వభావంను గురించి, ప్రయోజనాలను గురించి ప్రజలతో ముఖ్యంగా యువతతో, ప్రజలను ప్రభావితం చేయగల నాయకులతో సంఘ సమాచారాన్ని పంచుకుంటాయి.

**6వ సూత్రము: సహకార సంఘాల మధ్య సహకారం:**

సహకార సంఘాలు స్థానిక, జాతీయ, ప్రాంతీయ, అంతర్జాతీయ వ్యవస్థలతో కలిసి పనిచేయుట ద్వారా తమ సభ్యులకు సమర్థవంతంగా సేవలు అందించుట, సహకారోద్యమంను బలపరుచుట చేస్తాయి.

**7వ సూత్రము: సమాజం గురించి చింతన:**

తమ సభ్యులు ఆమోదించిన విధానాల ద్వారా తమ సమాజం యొక్క అభివృద్ధి కొనసాగే రీతిలో ఉండునట్లు పని/కృషి చేస్తాయి.

(20–23 సెప్టెంబర్ 1995లో ఇంగ్లాండులోని మాంచెస్టర్‌లో జరిగిన 31వ అంతర్జాతీయ సహకార కాంగ్రెస్ చేత మరియు అంతర్జాతీయ సహకార సమితి (ఐ.సి.ఎ.) యొక్క మహాసభ చేత ఆమోదించబడినది.)